# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 5: ఎల్బీనగర్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి చిత్రాలతో బీఆర్‌ఎస్ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లెపాక యాదగిరి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ విభాగం సీనియర్ నాయకులు, బీఆర్‌ఎస్ నాగోలు డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, బీఆర్‌ఎస్ ఎస్సీ విభాగం నాయకులు డప్పు వినోద్, పార్శపు శ్రీధర్, ఏర్పుల యాదయ్య, జోగు కృష్ణ, జలేందర్, మల్లెపాక ప్రశాంత్, మహిళా విభాగం నాయకులు అనిత, సరోజ, నిర్మల పాల్గొన్నారు.



అభివృద్ధి చిత్రాలతో బీఆర్‌ఎస్ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లెపాక యాదగిరి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




## సమస్యలు పరిష్కరించండి

గడ్డిఅన్నారం డివిజన్ గౌతంనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వినతి పత్రం అందజేసి శాలువాతో సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్ రమేష్ ముదిరాజ్, గౌతంనగర్ కాలనీ అధ్యక్షుడు కళ్లెం మధుసూదన్‌రెడ్డి

– ఎల్బీనగర్, ఫిబ్రవరి 5

## రేపు రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 5: రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 7వ తేదీన 6 నుంచి 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు రంగారెడ్డి జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి ఈ.గోపి తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న వారు ఈనెల 7న ఉదయం 8 గంటల లోపు పుట్టిన తేదీ ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని చిన్నారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. మరిన్ని వివరాలకు రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ తిప్పాన సాయిరెడ్డి సెల్ నం. 97038 38987 లో సంప్రదించాలని కోరారు.

## ట్రంక్‌లైన్ పనులు పరిశీలన

హయత్‌నగర్, ఫిబ్రవరి 5: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయకనగర్‌లో జరుగుతున్న ట్రంక్‌లైన్ పనులను సోమవారం వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రంక్‌లైన్ సిద్ధి వినాయకనగర్ కాలనీ గుండా మదర్ డెయిరీ నుంచి కుంట్లూరు వరకు కలుపుతున్నారని తెలిపారు. దీనికి మదర్ డెయిరీ వారు అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. ప్రజా అవసరాల కోసం ట్రంక్‌లైన్ నిర్మిస్తున్నామని, మదర్ డెయిరీ నుంచి తీసుకెళ్లేలా అనుమతి ఇవ్వాలని మదర్ డెయిరీ సంస్థ మేనేజర్ బెలిదె కృష్ణతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చర్చించారు. ఆయన వెంట మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు తదితరులు ఉన్నారు.




సిద్ధి వినాయకనగర్ కాలనీలో ట్రంక్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్

## దశల వారీగా అభివృద్ధి పనులు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 5: దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ తెలిపారు. సోమవారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో రూ.10లక్షల నిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. శంకుస్థాపన చేసిన పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. పనులు జరుగుతున్న సమయంలో క్రమం తప్పకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లలో పెండింగ్ పనులతో పాటు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో చెరువుల సుందరీకరణ, రోడ్ల విస్తరణ, తాగునీటి పైపులైన్ పనులు, పార్కుల అభివృద్ధి, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉన్నారు.



## త్రిపుర గవర్నర్‌కు సన్మానం

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, గడ్డిఅన్నారం మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ బద్దుల వెంకటేశ్ యాదవ్, నాయకులు పవన్, రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ గౌడ్, తదితరులు

– ఎల్బీనగర్, ఫిబ్రవరి 5

## కామినేని దవాఖానలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ ప్రారంభం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 5: కామినేని దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌ను కామినేని హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ గాయత్రి కామినేని, బోన్ మ్యారో, బీఎంటీ విభాగం డైరెక్టర్ డాక్టర్ సచిన్‌జాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. రక్త క్యాన్సర్, అప్లాస్టిక్ అనీమియా, ఇమ్యూనో డెఫిషియెన్సీ డిజార్డర్స్, జెనెటిక్, మెటబాలిక్ డిజార్డర్స్, ఆటో ఇమ్యూన్ డయోడర్స్ లాంటి క్యాన్సర్ రుగ్మతలకు చికిత్స అందించగల ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలతో అత్యాధునిక బోన్ మ్యారో, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కామినేని హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ గాయత్రి కామినేని

## రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేస్తే చర్యలు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 5: రోడ్లను ఆక్రమించి ఇంటి నిర్మాణాలు జరిపే వారిపై చర్యలు తీసుకుంటామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. హయత్‌నగర్ పరిధి లెక్చరర్స్‌కాలనీలో రోడ్డును ఆక్రమించి ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం జరుపుతున్నాడన్న స్థానికుల ఫిర్యాదు మేరకు సోమవారం కార్పొరేటర్ సదరు ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని 25 ఫీట్ల రోడ్డును 5 ఫీట్ల మేర ఆక్రమించి ఇనుప కంచెను ఏర్పాటు చేశారని తెలిపారు. వందలాది వాహనాలు ప్రయాణించే రోడ్డును ఇరుకుగా తయారు చేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జీహెచ్‌ఎంసీ అధికారులు వెంటనే రోడ్డు ఆక్రమణను అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.



లెక్చరర్స్‌కాలనీలో రోడ్డు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



చైతన్యపురిలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్త

ఎల్బీనగర్, ఫిబ్రవరి 5: ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా తెలిపారు. సోమవారం చైతన్యపురి డివిజన్‌లోని విద్యుత్‌నగర్, ఫణిగిరికాలనీ, సత్యనారాయణ పురం కాలనీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఏఈ పార్వతి, ఇన్‌స్పెక్టర్ సాయి, జలమండలి అధికారులు రవీందర్‌రెడ్డి, సురేందర్, నరేశ్, నాయకులు వినోద్ యాదవ్, సుమన్ గౌడ్, కమల్ పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



మాట్లాడుతున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, ఫిబ్రవరి 5: బస్తీ దవాఖానలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. సాహెబ్‌నగర్‌లోని బస్తీ దవాఖానలో నేషనల్ క్వాలిటీ ఎసోరెన్స్ స్టాండింగ్ కమిటీ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. పేదలు వస్తారని, వారికి సరైన సేవలు అందించాలని సూచించారు. డాక్టర్లు అనిత, వినోద్, ధరణికుమార్, సత్య ప్రకాశ్, మనీషా, ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పేద విద్యార్థులకు అండగా..

చంపాపేట, ఫిబ్రవరి 5: బ్రాహ్మణ పేద విద్యార్థుల ఉన్నత చదువులను శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సహిస్తుందని ట్రస్ట్ అధ్యక్షుడు పోచంపల్లి రమణాచారి తెలిపారు. కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న గురురాజా, శైలజకు ఒక్కొక్కరికీ రూ.37,500 చొప్పున మొత్తం రూ.75,000 చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికం కారణంగా ఎంతో మంది బ్రాహ్మణ విద్యార్థులు చదువు మానేస్తున్నారన్నారు.



చెక్కులు అందజేస్తున్న శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రమణాచారి, ట్రస్ట్ సభ్యులు

## శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకం



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ శ్యాంసుందర్

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 5: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతున్నాయని మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్ తెలిపారు. సోమవారం చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముత్తూట్ ఫైనాన్స్ సౌజన్యంతో సీఎస్‌ఆర్ కింద రూ.7లక్షలతో నల్గొండ చౌరస్తా, మెరీడియన్ ఫంక్షన్ హాల్, ఫైర్ స్టేషన్ లైన్, అక్బర్‌బాగ్, ఆనంద్‌నగర్ చౌరస్తా, డీమార్ట్, చర్మాన్, న్యూ మార్కెట్ మెట్రో స్టేషన్, వాణి కళాశాల పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసీపీ శ్యాంసుందర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల్లో సీసీ టీవీ కెమెరాలను విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, ముత్తూట్ ఫైనాన్స్ ప్రతినిధులు కందుకూరి శ్రీనివాస్, అబ్రహాం జాన్, లక్ష్మీనారాయణ, లోకేశ్ రెడ్డి పాల్గొన్నారు.



సమస్యలను జోనల్ కమిషనర్‌కు వివరిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్

## సమస్యలు పరిష్కరించండి

ఆర్కేపురం, ఫిబ్రవరి 5 : ప్రజావాణిలో భాగంగా సోమవారం సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ డివిజన్ పరిధిలోని అన్ని సమస్యలపై జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. అంబేద్కర్‌నగర్, భగత్‌సింగ్‌నగర్, విజయపురి కాలనీ, లక్ష్మీనగర్, ఎస్‌బీఐ కాలనీలో పెండింగ్ పనులు, పోచమ్మబాగ్, వెంకటేశ్వర కాలనీ, కృష్ణానగర్, క్రాంతినగర్, శంకర్‌నగర్ కొత్త రోడ్ల మంజూరు, శంకర్‌నగర్, భగత్‌సింగ్ నగర్, లక్ష్మీనగర్ కాలనీలో పెండింగ్ కమ్యూనిటీ హాళ్లు, విజయపురి కాలనీ, జేబీ కాలనీలో నాలా పను లు, అక్రమ పార్కింగ్, శానిటైజేషన్ విభాగంపై ఫిర్యాదు చేశామని తెలిపారు

## ప్రజావాణిలో 26 ఫిర్యాదులు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 5: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో సోమవారం 26 ఫిర్యాదులు అందాయి. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కాలనీవాసులు, కార్పొరేటర్లు తదితరులు కాలనీల సమస్యలపై జోనల్ కమిషనర్ పంకజకు విన్నవించారు. జోనల్ కార్యాలయంలో అందిన దరఖాస్తుల్లో టౌన్‌ప్లానింగ్ విభాగం 9, ఇంజినీరింగ్ 15, శానిటేషన్ 1, ఆర్టీఐ 1 ఫిర్యాదులు అందాయని జోనల్ కమిషనర్ పంకజ తెలిపారు. ఆయా విభాగాలకు సమస్యలను పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డితో పాటు గడ్డిఅన్నారం గౌతంనగర్ కాలనీ అధ్యక్షుడు కళ్లెం మధుసూదన్‌రెడ్డి, కోదండరాంనగర్ కాలనీ అధ్యక్షుడు కందికంటి ప్రేంనాథ్‌గౌడ్‌తో పాటు పలువురు ప్రజావాణిలో తమ ఫిర్యాదులు అందజేశారు.




జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ ప్రేం మహేశ్వర్‌రెడ్డి

## శివ స్వాములకు ఆశ్రయం.. సన్మానం

ఆర్కేపురం: ఎల్బీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో సన్నిధానం ఉంటున్న శివ స్వాములకు సామాజిక సేవా వేత్త చిలుక ఉపేందర్‌రెడ్డి సొంత ఖర్చులతో స్వాములకు షెడ్డును నిర్మించారు. ఈ సందర్భంగా శివ స్వాములు చిలుక ఉపేందర్‌రెడ్డిని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. రాజు, రాజేశ్ కుమార్, వెంకటేశ్, జగదీశ్, బాలకృష్ణ ఉన్నారు..

## హిందూ ధర్మ పరిరక్షణకు సంతకాల సేకరణ

చంపాపేట, ఫిబ్రవరి5: హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ భారత్ నేషనలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామని బీఎన్‌ఎఫ్ ముఖ్య సలహాదారుడు బొడ్డు మల్లికార్జున్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఫోరం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో సంతకాల సేకరణ ప్రారంభిచినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు

కందుకూరు, ఫిబ్రవరి 5 : క్రీడల్లో రాణించిన వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో నవతర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సిజన్–4 ఫైనల్‌లో విజయం సాధించిన విన్నర్ తాళ్ల కార్తీక్ టీంకు అర్జున అవార్డు గ్రహీత వెదిరె రవీకాంత్‌రెడ్డి రూ.25వేలు, రన్నర్ జట్టు అజీజ్ టీంకు రూ.12,500ను శివప్రసాద్‌చారి అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, క్రీడాకారులు పాల్గొన్నారు.


బాచుపల్లి లో జైత్వారం ఎంపీటీసీ సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీపీఎల్ సీజన్–6 ఫైనల్ విజేతకు ఎగివరిశెట్టి రాజు రూ.10వేలు, రన్నర్ జట్టుకు రూ.6వేలు కృష్ణ అందజేశారు. ఎగిరిశెట్టి నరేశ్, చల్లపల్లి కృష్ణ, యాలాల రాఘవేందర్ పాల్గొన్నారు.



బహుమతులను అందుకుంటున్న విజేతలు

## గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

కందుకూరు, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలకు నిరసనగా 16న నిర్వహించే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం ఆర్డీవో సూరజ్ కుమార్‌తో పాటు విద్యాధికారి మనోహర్‌కు వినతిపత్రాలను సమర్పించారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు.



ఆర్డీవో సూరజ్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

## డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి



డ్రైవర్లకు కంటివైద్య పరీక్షలు చేయిస్తున్న ఆర్టీఓ సుభాష్‌చంద్రారెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 5: వాహనదారులు తరచుగా కంటి పరీక్షలు చేయించుకోవాలని ఈస్ట్‌జోన్ ఆర్టీఓ సుభాష్‌చంద్రారెడ్డి సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఈస్ట్‌జోన్ ఆర్టీఓ కార్యాలయంలో డ్రైవర్లకు నేత్రవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలని.. డ్రైవర్లు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్లోబర్ ఐ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ తిరుమల్‌రావు, ఎంవీఐలు రమేశ్‌బాబు, నరేంద్రపాల్‌సింగ్, ఉమ, అరుణ, మున్నీ, ఏఎంవీఐలు రజనీ, సైదా, ఏఓ లు విజయ్, ప్రవీణ్, మధుకర్, సిబ్బంది గిరిబాబు, మహ్మద్ గౌస్, సుజాతాదేవి, శైలజ, విమలా కుమారి, శైలజ, ఎంఎం బేగ్, శ్రీకాం త్, వినయ్, అరుణ్, సాయిబాబా పాల్గొన్నారు.

## నేటి బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం వాయిదా

బడంగ్‌పేట, ఫిబ్రవరి 5: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ ఎస్‌వైఆర్ గార్డెన్‌లో మంగళవారం ఉదయం 10.30గంటలకు నిర్వహించ తలపెట్టిన మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తదుపరి తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE AT : L.B. NAGAR, R.R. DISTRICT O.S.No. 651 OF 2023**

Between:
Smt. Gondesi Venkata Ramana and others. ...Plaintiffs

**AND**

1) The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District.
2) Whom so ever it may concern ...Defendants

Whereas the plaintiffs herein has filed the above mentioned suit against the defendants, to declare the plaintiffs as legal heirs of Late Sri Gondesi Appa Rao. The above mentioned suit i.e., O.S.No. 651 of 2023 is posted to 12-2-2024, for appearance of defendant No. 2. If anybody is having any objection against the same may appear either in person or through their counsel with their defence-counter if any at 10.30 A.M. on the above said date before the above mentioned Hon'ble Court, failing which the suit will be heard and determined ex-parte.

(BY THE ORDER OF THE COURT)
**V. RAJENDRAN,** Advocate
H.No. 30-1607/1, Surya Nagar Enclave, R.K.Puram. P.O., Secunderabad-56.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT :: AT L.B. NAGAR O.S.No. 14 of 2024**

Between:-
Smt. Mudireddy Sandhya & 2 others ...Plaintiffs

**AND**

1. Mudireddy Sudheer Reddy
2. The Tahsildar, Hayathnagar
3. All Concerned ...Respondents

**NOTICE**

Please take notice that the plaintiffs herein have filed the above suit against the defendants for declaration of title and to declare the plaintiffs are the legal heirs of late Mudireddy Seetharam Reddy, S/o. Mudireddy Srisailam Reddy, who was the absolute owner and possessor of the bellow mentioned property. The above case is posted to 27-02-2024 for any objection.

Therefore the general public are hereby infomed that if anybody having objections, you appear before the Hon'ble II Addl. Senior Civil Judge, R.R. District Court at L.B. Nagar on 27-02-2024 at 10.30 A.M. either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

**SCHEDULE OF PROPERTY**

All that part and parcel of open land bearing Plot No. 40, admeasuring 267 Square yards or its equivalent to 223.24 Square meters, in Survey No. 292, situated at Ward No. 4, Block No. 9, GHMC, Lecturers Colony, Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, GHMC L.B. Nagar, Ranga Reddy District and bounded by :- North: Plot No. 41, South: Plot No. 39, East: Plot No. 27, West: 25 Feet wide Road.

//BY ORDER OF THE HON'BLE COURT//
**M/s. E.MAHENDER REDDY,** Advocate
R/o. Plot No. 28, Vardhanager, Bagh Hayathnagar, R.R. District,
**Cell No. 9848984286.**